సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

| సంపుటి : 02 | సంచిక : 79 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | గురువారం | 10.07.2025 |
|---|---|---|---|---|





## రూ.5,381.87 కోట్లతో రుణ ప్రణాళిక

- వ్యవసాయరంగానికి ప్రాధాన్యం ఇవ్వాలి
- కలెక్టర్ రిజ్వాన్ బాషా

2వ పేజీ

## కదం తొక్కిన కార్మిక లోకం

- జనగామలో మహా ప్రదర్శన
- మోడీ గద్దె దిగాల్సిందే..
- కార్మిక సంఘాల నేతల హెచ్చరిక

**జనగామ, మన చౌరాస్తా :** కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా సీఐటీయూ, ఏఐటీయూసీ బీఆర్‌టీయూ, ఐఎన్‌టీయూసీ, జాడు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జనగామ పట్టణం ప్రిస్టియన్ గ్రౌండ్ నుంచి నెహ్రూ పార్ కామాక్షి ఫంక్షన్ హాల్ వరకు భారీ నిరసన మహా ప్రదర్శనలో కార్మికులు కదం తొక్కారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలు నాలుగు లేబర్ కోడ్ లు వెంటనే రద్దు చేయాలని, మోడీ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ నినాదాలు చేశారు. కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడకుంటే నరేంద్ర మోడీని గద్దె దించుతామని హెచ్చరించారు. ర్యాలీ అనంతరం కామాక్షి ఫంక్షన్ హాల్ లో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె బహిరంగ సభ జరిగింది. ఈ సభకు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాపర్తి రాజు, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వేముల నర్సింగం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిలుగా ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు సిహెచ్ రాజారెడ్డి, సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు యాటల సోమన్న పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం స్వాతంత్రం పూర్వమే కార్మిక వర్గం బ్రిటిష్ ప్రభుత్వంపై పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు కార్మికులను కట్టు బానిసలుగా మార్చే కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకురావడం సిగ్గుచేటన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను బీజేపీ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచి కార్మికులను శ్రమ దోపిడీ చేస్తున్నారని అన్నారు. కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని కార్మిక సంఘాలు ఏళ్ల తరబడి ప్రభుత్వంపై పోరాడుతున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం 8 గంటల పనిని 10 గంటలకు పెంచే జీవో 282 ను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు విజేందర్, జనగామ ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు జేరు పోతుల కుమార్, ఐఎన్టీయూసీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, బీఆర్‌టీయూ జిల్లా నాయకురాలు రాధ, ఏఐటీయూసీ నాయకులు చామకూరి యాకుబ్, మరికుక్కల సాయిలు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్య చందు నాయక్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సోప్పరి సోమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి.ఉపేందర్, వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు బూడిద గోపి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జోగు ప్రకాష్, తాండ్ర ఆనందం, వీఆర్ఏల జేఏసీ జిల్లా అధ్యక్షుడు చింత శివ, మున్సిపల్ యూనియన్ నాయకులు తిప్పారపు ప్రసాద్, పెద్దగల సుధాకర్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు మోటే సిద్ధిరాములు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బోట్ల శేఖర్, పల్లెర్ల లలిత తదితరులు పాల్గొన్నారు.




wanted

విలేకరులు కావలెను

మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way

# పంచాయతీ, సర్వే అధికారులకు పరీక్షలు నిర్వహించాలి

**జనగామ, మన చౌరాస్తా :** కుమార్ గ్రామపంచాయతీ అధికారులు, సర్వేయర్లకు పరీక్షలు నిర్వహించాలని సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్ తెలిపారు. హైద రాబాద్ నుంచి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అదనపు కలెక్టర్లతో మాట్లాడారు. జనగామ జిల్లా నుంచి అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ పాల్గొని మాట్లాడారు. ఈ నెల 27న సర్వే అధికారుల పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ అధికారుల కు మళ్లీ పరీక్షలు నిర్వహిస్తామని, అందుకు తగినట్లుగా పకడ్బందీ ఏర్పాట్లు చేపడతామన్నారు. ఈ సందర్భం గా సిసిఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ అధికారులు సర్వే అధికారుల పరీక్షల నిర్వహణ కు పకడ్బందీ చర్యలు తీసుకోవాల



న్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ మన్యం కొండ, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్డ్ సర్వేయర్లుగా రాణించాలి...

జనగామ మండలం యశ్వంతపురం గ్రామంలోని క్రీస్తు జ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ శిబిరాన్ని ఏడీ సర్వే అండ్ ల్యాండ్ కార్డ్స్ మన్యంకొండ, జనగామ ఆర్డీవో గోపిరామ్ తో కలిసి అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేయర్లు పూర్తిస్థాయిలో శిక్షణ పొందాలన్నారు. సర్వేయర్లుగా రాణించినప్పుడే వృత్తికి గౌరవం లభిస్తుందన్నారు. అనంతరం పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో ప్రాక్టికల్స్ నిర్వహించడంతో అదనపు కలెక్టర్ ప్రాక్టికల్స్ నిర్వహిస్తున్న ప్రదేశాన్ని సందర్శించి సర్వేను తీరును పరిశీలించారు.







# రూ.5,381.87 కోట్లతో రుణ ప్రణాళిక

### కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :** ప్రాధాన్యత రంగానికి బ్యాంకులు వచ్చే సంవత్సరం పూర్తి లక్ష్యాలు సాధించుటకు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో బ్యాంకు మేనేజర్లు, వివిధ బ్యాంకు కంట్రోలర్స్ తో బ్యాంకు రుణాల వివరాలు, బ్యాంకు లింకేజీ ప్రభుత్వ పథకాలపై డీసీసీ డీఎల్ఆర్సీ సి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2025-26 వార్షిక సంవత్సరానికి రూ.5381. 87 కోట్లతో జిల్లా వార్షిక రుణ ప్రణాళికలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రైతులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ప్రభుత్వ నిర్ణయనికి అనుగుణంగా మహిళా స్వయం సంఘాలకు రుణాలను అధిక మొత్తంలో అందించాలని కలెక్టర్ కోరారు. మత్స్య కారుల సహకార సంఘాలకు రుణాలను పెంచాలన్నా



రు, పశు పెంపకం, చేనేత రంగాలకు కూడా రుణ మంజూరు కావాలన్నారు. పీఎం కూసుమ్, ఇందిర మహిళా శక్తి పథకాల అమలుకు బ్యాంకర్లు సహకరించాలన్నారు. జిల్లా వార్షిక రుణ ప్రణాళిక 2024-25 ప్రకారం వివిధ రంగాల్లో రూ.4,569.48 కోట్లు లక్ష్యం కాగా రూ.3,860.44 కోట్ల రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్డీఏ వసంత, ఎల్ఎండీ మూర్తి, ఆర్.బి.ఐ ఏజీఎం చేతన్, నాబార్డ్ ఏజీఎం, డీఏవో రామారావు, వివిధ బ్యాంక్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పథకాలపై ప్రచారం చేయాలి

**జనగామ, మన చౌరాస్తా :** ఇందిరా మహిళా శక్తి పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా సూచించారు. బుధవారం కలెక్టరేట్లో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో ఇందిర మహిళా శక్తి పథకాల ప్రచారం కోసం ఏర్పాటు చేసిన వాహనానికి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి వసంత ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి కొరకు చేపట్టిన ఇందిరా మహిళ శక్తి పథకం తో ప్రభుత్వ అందించనున్న తోడ్పాటుతో ప్రతి మహిళ వివిధ వ్యాపార రంగాలను చేపట్టి సాధికారిత సాధించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో మహిళలు సంఘాలుగా ఏర్పడి బస్సులు, పెట్రోల్ బంకు వంటి వ్యాపార రంగాలలో ముందడుగు వేశారని, సాధికారిత దిశగా కొనసాగుతున్నట్లు తెలియజేశారు. మహిళలు తలుచుకుంటే సాధించినది ఏమీ లేదని తోడ్పాటు అందిస్తే తప్పకుండా రానిస్తారనేది ప్రభుత్వ ఉద్దేశంగా తెలియజేశారు. ఆ సమాచారాన్ని గ్రామ ప్రజలకు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వివరించేందుకు ఈ ప్రచార కార్యక్రమాలను చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి పల్లవి, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.






## శ్రమ దోపిడీ గురి చేస్తున్న ప్రభుత్వాలు

**హైదరాబాద్, మన చౌరాస్తా :** నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్హెచ్ఎం)లో గత 25 ఏళ్లగా పైగా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనాలు ఇవ్వ కుండా శ్రమదోపిడీ చేస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు ఆరోపించారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుండి ఇందిరా పార్క్ వరకు ఎన్హె హెచ్ఎం కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సాంబశివరావు మాట్లాడుతూ.. జిల్లా నుంచి పల్లె వరకు అన్ని స్థాయిలో రాష్ట్రంలో ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్న ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు అన్యాయం చేస్తున్నారన్నారు. వెంటనే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎన్. హెచ్ .ఎం. ఉద్యోగుల కు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. నర్సింహ మాట్లాడుతూ.. ఎన్హెచ్ఎం లో పని చేస్తున్న 78 క్యాడర్స్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఈ జూన్ 28న ఎన్హెచ్ఎం డైరెక్టరేట్ కార్యాలయం లో సమ్మె నోటీస్ ఇచ్చామని, కానీ ఎలాంటి పరిష్కారం కాలేదన్నారు. అందుకే ఈరోజు మహాధర్నా ఇందిరాపార్క్ లో నిర్వహించామన్నారు. ముఖ్యమైన 8 డిమాండ్స్ గురించి జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ..ఎన్హెచ్ఎం కాంట్రాక్ట్ ఉద్యోగులకు గత పీఆర్సీ సందర్భంగా రావాల్సిన ఏడు నెలల పీ ఆర్ సి ఏరియర్స్ నేటికీ అందలేదన్నారు. సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సారంగుల బాలసుబ్రహ్మణ్యం, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సిద్దిపేట రాజేశ్వరి రెడ్డి, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు ఎల్. సురేష్ నాయక్, జనగామ జిల్లా అధ్యక్షురాలు గంగరబోయిన జ్యోతి, పల్లె దవాఖానా డాక్టర్స్ డాక్టర్ పుట్ట మహేందర్ రావు, డాక్టర్ శ్రీనివాసు, డాక్టర్ దయానంద్, డాక్టర్.వినయ్, మేడ్చల్ జిల్లా ట్రెజరర్ పార్థసారథి, నవీన్,2 వ ఏఎన్ఎంలు శ్యామల, ఎమ్.ఎల్.హెచ్.పి. నల్లగొండ జిల్లా భద్రాద్రి కొత్తగూడెం, జనగామ జిల్లా ఎం.ఓ.అసిస్టెంట్ దిలీప్ కుమార్, ఆయుష్ డిపార్ట్మెంట్ ఎన్. శ్రీనివాస్, అకౌంటెంట్ మమత, నరసింహులు, దుర్గ, ఏఎన్ఎంలు సంధ్య, వినోద, సపోర్టింగ్ స్టాఫ్ అశోక్, శ్రీనివాస్, పార్టీ జెంటి వర్కర్స్ మల్లేశం సాంబరాజు, రామనాథం పాల్గొన్నారు.

## పల్లాకు ఎంపీ చామల పరామర్శ

**జనగామ, మన చౌరాస్తా :** ఇటీవల గాయపడి చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్



కుమార్ రెడ్డి పరామర్శించారు. బుధవారం హైదరాబాద్‌లోని పల్లా నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.



## గ్రామాల్లో బీఆర్ఎస్

# సన్నాహక సమావేశాలు

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల మండలంలోని గుర్జ కుంట, కొత్త దొమ్మాట గ్రామాల్లో బుధవారం రోజున టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాల ని పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం ఆయా గ్రామాల్లో పార్టీ సన్నాహక సమావేశాలను నిర్వహించారు. చేర్యాల మండలం క్లస్టర్ ఇంచార్జి చేర్యాల పట్టణ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావు, మరియు రాష్ట్ర నాయకులు బాల నరసయ్య, చేర్యాల మండల పార్టీ అధ్యక్షులు అనంతుల మల్లేశం, మాజీ ఎంపీపీ ఒల్లంపల్లి కరుణాక ర్ లు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీలు, జెడ్పిటిసిలు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి గులాబీ జెండా ఎగురవేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల నిలబెట్టు కోవడంలో విఫలమైందని ప్రజలు కాంగ్రెస్కు గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల పట్టణ కార్యదర్శి భూరగోని తిరుపతి గౌడ్, యూత్ ఇంచార్జ్ శివ గారి అంజయ్య, క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు బి రెడ్డి ఇన్నారెడ్డి, ఆ గ్రామాల మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

## చేర్యాలలో వామపక్షాల ర్యాలీ



చేర్యాల, మన చౌరాస్తా : కేంద్ర ప్రభుత్వం,ప్రధాని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా చేర్యాల మండల కేంద్రంలో బుధవారం గాంధీ సెంటర్ నుండి వీరభద్ర కళామందిర్ వరకు సిఐటియు, ఏఐటీయూసీ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్), తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అందె అశోక్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిప ల్లి సత్తిరెడ్డి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో, సిపిఎం మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్, సీపీఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తుల భాస్కర్ రెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఇప్పకాయల శోభ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొర్రె శ్రీనివాస్ లు మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ అనుసరిస్తున్న విధానా లను వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో వామపక్ష ప్రజా సంఘాలు, వామపక్ష పార్టీలు ఇతర ప్రజా సంఘాలను మేధావులను, ప్రగతిశీల వాదులను కలుపుకొని మోడీ ప్రభుత్వం పై పెద్ద ఎత్తున ఉద్యమిస్తా మని, మోడీ విధానాలను వెనకకు నెట్టేంతవరకు ఈ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. కేంద్రం అవలంబిస్తున్న నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేసి, విద్యా, వైద్య ఉపాధి ప్రభుత్వ ఆధీనంలో తీసుకురావాల ని, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులను ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడానికి విరమించుకోవాలని లేదంటే బిజెపి ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెబు తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్షాల నాయకులు పోతిరెడ్డి రాజు,జంగిలి యాదగిరి, రేపాక కుమార్, నంగి కనకయ్య, దొండకాయల సంపత్, జక్కు కనుకయ్య, నరేష్, చిగుళ్ల నర్సయ్య, పోషమైన రాజయ్య, గూడెపు సుదర్శన్, ఎండి కరీం, మోకు ఇంద్రం, నాగపురి కనకయ్య, పోలోజు శ్రీహరి, వలబోజు నర్సింహ చారి, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, ముస్తాల ప్రభాకర్, రాళ్ల బండి భాస్కర్, బోయిని మల్లేశం, ఎర్రబోసు అశోక్, తుప్పర్తి రా జు,ఎండీ ఎజాస్ ,గుండ్ర రవీందర్, డి. రమేష్, గంధాల బాలు, కాసెట్టి ఆంజనేయులు, బండారి సిద్దయ్య, పొన్న బోయిన శ్రీనివాస్, గర్నపల్లి చంద్రం, కొంగరి కృష్ణమూ ర్తి, దండబోయిన వెంకటేష్,గజ్జల సురేందర్, గూడెపు సంతోష, రాళ్లబండి చందు,బింగి పోషయ్య, గోగురు చం ద్రకళ, చేర్యాల స్వామిదాసు, నూర్ బి, దొనికల కనకవ్వ, పోషబోయిన పరమశేఖర్, కర్రోళ్ల కనకవ్వ, కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబురాలు

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** చెన్నకేశవ, ప్రశాంతి, ప్రతిభ, ప్రగతి స్వయం సహాయక సంఘాల్లో ఇందిరా మహిళా శక్తి సంబురాలను ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో వీవో అధ్యక్షురాలు రమ్య వేముల, కరిమున్నీసa బేగం, గోలి మహే శ్వరి, దిడిగ చంద్రమ్మ, సుద్దోజు నిర్మల, తాటి భవాబీ, వీవోఏలు మానస, సంతోష,తవుటి బాలకి షన్, లక్కిరెడ్డి స్వప్న పాల్గొన్నారు. సంఘాల సభ్యులు ఉత్సాహంగా పాల్గొని మహిళా శక్తిని చా టిచెప్పారు. ఈ సందర్భంగా మహిళల అభివృద్ధికి దోహదపడే విధంగా పలు కార్యక్రమాలు ప్రక టించారు. వాటి ద్వారా గ్రామీణ మహిళలకు ఆర్థిక, సామాజిక, విద్యా, ఉపాధి రంగాల్లో స్థిరమైన పురోగతిని అందించాలన్నదే లక్ష్యం అన్నారు.





## ఎమ్మెల్యే పల్లాకు ఆకునూరు

# నాయకుల పరామర్శ

**చేర్యాల, మన చౌరాస్తా :** ప్రమాదానికి గురై ఆపరేషన్ అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డిని బుధవారం మండలంలోని ఆకునూరు బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. పరామర్శించిన వారిలో నాయకులు సుంకరి మల్లేశం గౌడ్, కోతి దాసు, శనిగరం లక్ష్మణ్, శనిగరం రమేష్, జంగిటి బిక్షపతి, కడుదూరి వీరయ్య, రణం ప్రశాంత్, కోతి ఆంధ్రయ్య,కూస మహేష్ రెడ్డి, మల్లమర్రి నవీన్, ముచ్చాల వంశీ, గోనేపల్లి మహేష్, తాటికొండ చక్రధర్, మీసుగు హరీష్ తదితరులు ఉన్నారు.




# చేర్యాల ఎస్సైకి శుభాకాంక్షలు

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల పోలీస్ స్టేషన్కు నూతనంగా వచ్చిన ఎస్ఐ వేముల నవీన్కు బుధవారం చేర్యాల మండల బీజేపీ అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు ఆధ్వర్యంలో నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు సురేష్ గౌడ్, సీనియర్ నాయకులు పోతుగంటి రాందాస్, ముచ్చంతుల సిద్ధారెడ్డి, కాశెట్టి పాండు, మన్నే సత్య వర్ధన్, ఉప్పల నాగరాజ్, అయితరాజు ఉదయ ప్రకాష్, మండల ప్రధాన కార్యదర్శి తవుట బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శిశు సంక్షేమంపై సమీక్ష

**జనగామ, మన చౌరాస్తా :** ప్రతి గ్రామంలో 200 మహిళలను వాట్సాప్ గ్రూప్ చేసి మహిళా శిశు సంక్షేమ కార్యకలాపాలను చర్చించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్నారు. ర్యాలీలు, గెట్ టు గెదర్ నిర్వహించాలని, బాల్యవివాహాలుపై అవగాహన కల్పించాలన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా మహిళా శిశు సంక్షేమం శాఖ అధికారిని ఫ్లోరెన్స్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు సంబంధిత అధికారులతో సమీక్షించారు.





# మీతో స్క్రీన్ షేర్ చేసుకోవడం అదృష్టం

## వార్-2 మూవీపై కియారా ఆసక్తికర పోస్ట్


ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'వార్ 2'ఒకటి. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రానున్న ఈ సినిమాలో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ (కి) ప్రధాన పాత్రల్లో నటించారు. కియారా అడ్వాణీ హీరోయిన్‌గా కనిపించనున్నారు. తాజాగా ఆమె ఈ సినిమాపై పోస్ట్ పెట్టారు. ప్రపంచం దీన్ని ఎప్పుడు చూస్తుందా అని ఆసక్తిగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇటీవల ఈ సినిమా షూటింగ్ పూర్తయినట్లు- తెలుపుతూ తారక్, హృతిక్‌లు పోస్ట్‌లు పెట్టారు. అందులో హృతిక్ పోస్ట్‌ను షేర్ చేసిన కియారా..ఈ సినిమా విషయంలో మీరెంత ఆసక్తిగా ఉన్నారో నేనూ అలానే ఉన్నాను. మీతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం. ఎన్టీఆర్‌తో కలిసి అయాన్ ముఖర్జీ సృష్టించిన అద్భుతాన్ని ప్రపంచం ఎప్పుడు చూస్తుందా అని ఎదురుచూస్తున్నాను. మన టీ-మ్ మొత్తం ఈ సినిమాకు ప్రాణం పోసిందని రాసుకొచ్చారు. ఇటీవల ఈ సినిమాపై పోస్ట్ పెట్టిన ఎన్టీఆర్.. హృతిక్ ఎనర్జీ తననెంతో ఆకర్షించిందని తెలిపారు. ఈ సినిమా షూటింగ్ సమయంలో ఎన్నో విషయాలు నేర్చుకున్నట్లు- చెప్పారు. 'వార్ 2'తో అయాన్ ప్రేక్షకులకు పెద్ద సర్‌ప్రైజ్ సిద్ధం చేశారంటూ అభిమానుల్లో జోష్ నింపారు. హిట్ మూవీ 'వార్'కు సీక్వెల్ రూపొందిన స్పై థ్రిల్లర్ సినిమా ఇది. భారీ మల్టీస్టారర్‌గా రూపొందుతోన్న ఈ సినిమాను ప్రకటించిన నాటినుంచి ప్రేక్షకుల్లో అంచనాలు నెలకొన్నాయి. ఆగస్టు 14న ఈ చిత్రం విడుదల కానుంది.






# సిద్ధూ కొత్త సినిమా బడాస్

టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని వరుస సినిమాలతో అలరిస్తున్నారు యంగ్ హీరో సిద్ధూ జొన్నలగడ్డ . తాజాగా ఆయన మరో కొత్త సినిమాను ప్రకటించారు. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణసంస్థ ఓ ఆసక్తికర పోస్టర్‌ను పంచుకుంది. 'బడాస్' పేరుతో ఇది రానున్నట్లు తెలిపింది. రవికాంత్ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది 'బడాస్' విడుదల కానుంది. మీరు ఇప్పటివరకూ హీరోలను, విలన్‌లను చూసి ఉంటారు. కానీ, ఇప్పుడు వారికి మించి చూస్తారు. ఈసారి కనికరం లేకుండా ఫైర్ సెట్ చేస్తాడు అని నిర్మాణ సంస్థ ప్రకటించింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిరచనున్నారు. మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్నారు సిద్ధూ జొన్నలగడ్డ. ఇటీవల 'జాక్' సినిమాతో ప్రేక్షకులను పలకరించారు. అయితే ఆ చిత్రం ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. ప్రస్తుతం ఆయన 'తెలుసు కదా'లో నటిస్తున్నారు. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలు. నీరజ కోన దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకురానుంది.




# మెగాస్టార్ మూవీకి ప్రత్యేక ప్రమోషన్

మెగాస్టార్ చిరంజీవి -అనీల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతోన్న సినిమా షూటింగ్ వేగంగా ముందుకు సాగుతోంది. ఆర్‌ఎఫ్‌సిలో షూటింగ్ సాగుతోంది. నయనతార ఇందులో హీరోయిన్‌గా నటిస్తుండగా, ఈ కాంబినేషన్ పై అభిమానుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. చిరంజీవితో చేస్తున్న ఈ ప్రాజెక్ట్ విషయంలో అయితే ఈ ప్రమోషన్‌కి మరింత వెయిట్ కలిగింది. సినిమా షూటింగ్ దశలోనే నయనతార క్యారెక్టర్ ఇంట్రడక్షన్‌తోనే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించారు. ఇక తాజాగా.. ఇప్పుడు ఈ చిత్రానికి సంబంధించిన మరో స్పెషల్ సర్ప్రైజ్ బయటకు వచ్చింది. ప్రముఖ ఛానల్ జీ తెలుగు లో ప్రసారమయ్యే ఓ ప్రత్యేక కార్యక్రమంలో చిరంజీవి ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా హాజరయ్యారు. ఈ ఎపిసోడ్ త్వరలోనే టెలికాస్ట్ కానుండగా, ఇప్పటికే రిలీజైన ప్రోమో వైరల్‌గా మారింది. అసలే బుల్లితెర ప్రేక్షకులకి చిరంజీవి ప్రత్యక్షంగా కనిపించడం అంటేనే పండుగ లాంటిది. దీంతో మెగా అభిమానులు, టీవీ వీక్షకులు ఈ ఎపిసోడ్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మొత్తానికి ఈ సినిమాని డిజైన్ చేయడంలో అనిల్ రావిపూడి ప్రత్యేకమైన వ్యూహంతో ముందుకెళ్తున్నట్లు- తెలుస్తోంది. టార్గెటెడ్ ప్రోమోషన్ రూపంలో సినిమా మీద బజ్‌ను నెమ్మదిగా పెంచుతున్నాడు. ఇది థియేటర్‌ల వద్ద మంచి ఓపెనింగ్స్ రాబట్టేందుకు ఉపయోగపడేలా ఉన్నది.